“పునరుత్థాన దినమున తీర్పు చేయబడే మొదటి విషయం – అక్రమంగా చిందించబడిన రక్తము” (అన్యాయంగా, అధర్మంగా ఎవరినైనా చంపడం, హత్య చేయడం.)

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: “పునరుత్థాన దినమున తీర్పు చేయబడే మొదటి విషయం – అక్రమంగా చిందించబడిన రక్తము” (అన్యాయంగా, అధర్మంగా ఎవరినైనా చంపడం, హత్య చేయడం.) [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా తెలియజేశారు: పునరుత్థాన దినమున ప్రజల మధ్య తీర్పు చేయబడే మొదటి విషయం – అన్యాయంగా, అధర్మంగా ఒకరిపై మరొకరు చేసిన రక్తపాతం. అంటే అన్యాయంగా, అధర్మంగా ఒకరి ప్రాణం తీయడం, లేదా గాయపరచడం మొదలైనవి.

http://www.sunnah.global/hadeeth/te/show/2962